# ఈ నెల 30 వరకు అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్ష ఫీజు చెల్లించాలి

**ఆత్మకూర్ ఎస్, ఏప్రిల్26 మనం న్యూస్:** తెలంగాణ ఇంటర్మీయట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్ష తేదీ ఈనెల 30లోగా చెల్లించాలని నెమ్మికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు శనివారం తెలిపారు. ఫీజు చెల్లించాల్సిన విద్యార్థులు కళాశాల పరీక్ష విభాగంలో సంప్రదించాలని తెలిపారు.





# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం | 27 | ఏప్రిల్ | 2025 | పేజీ : 3


# స్వర్ణగిరి ఆలయంలో శ్రీనివాసుడికి వసంతోత్సవ సేవ



- చూడతరమా స్వర్ణగిరీశున్ని నిత్య కళ్యాణ మహోత్సవం...
- అంగరంగ వైభవంగా శ్రీనివాసుడికి తీరు వీది ఉత్సవం సేవ...
- బంగారపు ఉయ్యాలపై ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చిన వెంకన్న...

**- భువనగిరి, మనం ప్రతినిధి**



2 లో

# ఈ నెల 28న ప్రజావాణి రద్దు



**భువనగిరి, ఏప్రిల్ 26 (మనం న్యూస్):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూ భారతి(ఆర్.ఓ.ఆర్.) చట్టంపై అవగాహన సదస్సులు గ్రామాలలో విస్తృతంగా నిర్వహిస్తున్నందున ఈ నెల 28 వ తేదీన నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా రద్దు చేయడం జరిగిందని, ప్రజలు గమనించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి, ఫిర్యాదులు ఇచ్చేందుకు కలెక్టర్ కార్యాలయానికి రాకూడదని, అధికారులకు సహకరించాలని కోరారు.



2 లో

**- భువనగిరి, మనం ప్రతినిధి**

- సాదాబైనామాకు మోక్షం
- భూమి కొనాలన్నా, అమ్మాలన్న భూభారతి పోర్టల్ ద్వారా నేరుగా భూమి విలువలు తెలుసుకోవచ్చు
- గ్రామాలలోనే సమస్యలను రెవెన్యూ యంత్రాంగమే పరిష్కరిస్తుంది
- కలెక్టర్ హనుమంతరావు, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

# భూభారతి చట్టం ద్వారా పరిష్కారం

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

- కొనుగోలులో అవకతవకలు జరిగితే కఠిన చర్యలు
- ఐకెపి సెంటర్ ను తనిఖీ
- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

3 లో



**- నేరేడుచర్ల, మనం న్యూస్**

# జానకీనగర్ స్టేజీ వద్ద లారీ బోల్తా



**చిలుకూరు, ఏప్రిల్ 26(మనంన్యూస్):** ప్రమాధవశాత్తు కోదాడ- జడ్చర్ల జాతీయ రహదారిపై చిలుకూరు మండల పరిధిలోని జానకీనగర్ స్టేజీ వద్ద ధాన్యం లారీ బోల్తా పడిపోయింది. కోదాడ నుండి హుజూర్నగర్ వైపు ధాన్యం లోడ్తో వెళ్తున్న లారీ ఒక్క సారిగా బ్రేక్ వేయడంతో అదుపు తప్పి లారీ బోల్తా పడడంతో లారీ డ్రైవర్కు తీవ్ర గాయాలైనాయి. అక్కడే సమీపంలో ఉన్న లారీ ఓనర్స్ అసోసియేషన్ వారు క్యాబ్లో ఇరుక్కొ పోయిన డ్రైవర్ను భయటకు తీశారు.

# కాలు జారి చెరువులో పడి వ్యక్తి మృతి



**అనంతగిరి, ఏప్రిల్ 26( మనం న్యూస్):** కాలుజారి చెరువులో పడి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని వాయిల సింగారం గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వాయిల సింగారం గ్రామానికి చెందిన దేవులపల్లి రామ్మూర్తి(45) తన గేదెలు తప్పిపోవడంతో వెతుక్కుంటూ వెళ్ళగా చెరువులో కాలుజారి పడి ఇత రాకపోవడంతో మృతి చెందినట్లు తెలిపారు భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు.

# విద్యుత్ అంతరాయానికి వినియోగదారు సహకరించాలి



**పెన్ పహాడ్, ఏప్రిల్ 26 (మనం న్యూస్):** నేడు మండలంలోని పెన్ పహాడ్, చీదెళ్ల సబ్స్టేషన్ పరిధిలోని పలు గ్రామాలకు ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఇందుకుగాను విద్యుత్తు వినియోగదారులంతా సహకరించాలని మండల విద్యుత్ ఏఈ శ్రీనివాస్ శనివారం పత్రిక ప్రకటనలో తెలిపారు 11 కెవి లైన్లలో మరమ్మతులు, లైనులకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించడం వంటి కార్యక్రమాలు చేపట్టడం వలన పెన్ పహాడ్ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న పెన్ పహాడ్, మాచారం ఫీడర్ కింద ఉన్న గ్రామాలకు అదేవిధంగా చీదెళ్ల సబ్స్టేషన్ క్రింద చీదెళ్ల 24 గంటల ఫీడర్ కింద ఉన్న గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉంటుందనీ కావున గృహ, వ్యవసాయ వినియోగదారులందరూ సహకరించాలని ఆయన కోరారు.

# గుండెపోటుతో యువకుడు మృతి



**తుంగతుర్తి, ఏప్రిల్ 26,( మనం న్యూస్):** మండలంలో గుండెపోటుతో యువకుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామస్తులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కొత్తగూడెం. గ్రామానికి చెందిన వగలగాని నరహరి (32) రాత్రి చాతిలో నొప్పి రావడంతో తుంగతుర్తి ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువెళ్లారు అక్కడ వైద్యుడు సూర్యాపేట ఏరియా తీసుకు వెళ్లాల్సిందిగా సూచన చేశారు. దీంతో నరహరిని సూర్యాపేటకు తీసుకువెళ్తుండగా మార్గమధ్యంలో తీవ్రమైన గుండె నొప్పితో మృతి చెందాడు. మృతుడికి భార్య కుమారుడు ఉన్నారు.మృతుడి కుటుంబ సభ్యులను జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు ,ఆవుల కోమరవెల్లి, సుదర్శన్, వీరన్న, శ్రీను తదితరులు మృతదేహాన్ని సందర్శించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# ప్రముఖ న్యాయవాది రహీంను పరామర్శించిన టిజెయూ జిల్లా అధ్యక్షుడు

**భువనగిరి, ఏప్రిల్ 26(మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది, తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కమిటీ లీగల్ అడ్వైజర్, ఎం ఏ రహీం తల్లి ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా శనివారం ప్రముఖ న్యాయవాది, అంజుమన్ కమిటీ అధ్యక్షులు ఎం ఎ రహీం స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను



పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఆయన వెంట తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్నబత్తిని మత్యాస్, ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ సుజావుద్దీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి (కొత్త ఆర్ఓఆర్ )చట్టం ద్వారా పరిష్కారం

**మొదటిపేజీ తరువాయి...**



ఇకపై భూమి కొనాలన్నా, అమ్మాలన్న భూభారతి పోర్టల్ ద్వారా నేర ుగా భూమి విలువలు తెలుసుకోవచ్చని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు . శనివారం ఆలేరు, గుండాల కేంద్రాలలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భూ భారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి తో కలిసి భూభారతి అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ధరణి లోపాలకు భూ భారతి చట్టం భూ సమస్యలకు చెక్ పెట్టనున్నదన్నారు. దరఖాస్తు చేసుకున్న సాదాబైనామా కు మోక్షం కలగనున్నదన్నారు. ధరణిలో తప్పుగా నమోదైన వివరాలు సవరించుకునే విధంగా ప్రభుత్వం భూభారతి (ఆర్.ఓ.ఆర్.)చట్టం రూపొందించిందని, నిర్ణీత కాల వ్యవధి అనంతరం రిజిస్ట్రేషన్,మ్యూటేషన్ చేసే సమయంలో భూమికి సంబంధించిన సర్వే మ్యాప్ కూడా పాస్ పుస్తకాలలో నమోదు చేయడం జరుగుతుంది. భూ సమస్య ల పరిష్కారానికి గ్రామ గ్రామాన రెవెన్యూ సదస్సులు పెట్టి రెవెన్యూ అధికారులు భూభారతి చట్టం ద్వారా సులభతరంగా భూ సమస్యలను పరిష్కరిస్తారని అన్నారు. ప్రభుత్వం ప్రజా పాలన , ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా రైతులు ,ఇతర నిపుణుల సూచనలు సలహాలతో ఏ ఒక్క రైతు కూడా నష్టపోవద్దని ప్రభుత్వం దీర్ఘ ఆలోచన చేసి భూ భారతి చట్టాన్ని రూపొందించారన్నారు. భూమి ఉన్న ప్రతి రైతుకు భూమి హక్కుల కష్టాలను తీర్చేలా ప్రభుత్వం కొత్త భూ హక్కుల చట్టం (భూ భారతి ఆర్ ఓ ఆర్ చట్టం) తీసుకొచ్చిందని, ఇక పై భూ సమస్య ఉండవని అన్నారు. ఇకపై భూభారతి చట్టంపై ప్రతి ఒక్క రైతు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడంతోపాటు భూ సమస్యల పరిష్కారానికి అప్పీల్ వ్యవస్థ భూభారతి చట్టం లో ఉందన్నారు . జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ భూ భారతి (ఆర్ ఓ ఆర్ చట్టం ) ప్రతి రైతు అవగాహన కలిగి తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. పేద ప్రజల భూ సమస్యలు ధరణిలో అప్పీల్ వ్యవస్థ లేనందున నేరుగా కోర్ట్ కు మాత్రమే వెళ్ళవలసి వచ్చేదన్నారు. ఇప్పుడు భూభారతి చట్టంలో అప్పీల్ వ్యవస్థ ఉండడం ద్వారా సమస్యలు పరిష్కార మవుతాయని, భూ సమస్య ఉన్న ప్రతి పేద కుటుంబానికి భూ భారతి చట్టం ద్వారా న్యాయం జరుగుతుందని, రెవెన్యూ శాఖ సిబ్బంది కి కూడా భూ భారతి చట్టం ద్వారా సులభతరంగా గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్య దరఖాస్తులు స్వీకరించడమే కాకుండా సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తారన్నారు .తాసిల్దార్ పరిధిలో పరిష్కారం కాకపోతే కలెక్టర్ స్థాయిలో పరిష్కరిస్తామని, కలెక్టర్ స్థాయిలో పరిష్కారం కాకపోతే సీసీఎల్ఏ ద్వారా పరిష్కరించుకోవచ్చు అన్నారు. పేద ప్రజలు కోర్టుని ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోకుండా ఉండేందుకు, ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఉండాలన్న ఉద్దేశ్యం తో ఉచితంగా ప్రభుత్వమే మీ తరుపున ఒక న్యాయవాదిని పెట్టి కోర్టులో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటుందన్నారు.దీనికి ప్రతి ఒక్కరు ప్రభుత్వానికి అభినందనలు తెలపాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఇకపై భూముల సర్వే నెంబర్లు నమోదు చేయడమే కాకుండా, సర్వేయర్ తో హద్దులు ఏర్పాటు చేయించి మ్యాపులతో సహా భూ రికార్డులలో నమోదు చేస్తూ, కంప్యూటరీకరణ చేస్తామని,భూ భద్రత కై ప్రతి సంవత్సరం డిసెంబర్ మాసంలో సంబంధిత భూ రికార్డులను భద్రపరుస్తామన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలను రెవెన్యూ అధికారులు పరిష్కరించి భూ సమస్య లేని జిల్లాగా జిల్లా యంత్రాంగం పట్టుదలతో పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య వ ుహేందర్ రెడ్డి, మండల స్పెషల్ అధికారి గోపాల్, సంబందిత అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీవారికి వసంతోత్సవ సేవ

**మొదటిపేజీ తరువాయి...**



యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శనివారం రోజు ఉదయం సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. నేటి ఉదయం 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేద మంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారు బావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్ప మాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణా భరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. స్వర్ణగిరి దివ్యక్షేత్రం లో శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పంచామృతములు , పసుపు , సుగంధ ద్రవ్యాలతో వసంతోత్సవ సేవను శోభాయ మానంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అర్చక స్వాములు కర్పూర మంగళహారతులను సమర్పించారు. అనంతరం మన్యు సూక్త హోమాన్ని నిర్వహించారు. ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాల మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 4500 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం



స్వామివారిని మాడ వీధులలో విహరిస్తూ భక్తుల గోవింద నామాలతో తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు జాజ్వల్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమివ్వగా ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారికి మంగళ హారతులను సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. శనివారం స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

# దేశానికి స్వతంత్రం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ

- ప్రజాస్వామ్య పరిరక్షణకు అందరూ కట్టుబడి ఉండాలి..
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొనతం చిన్న వెంకటరెడ్డి



**నేరేడుచర్ల, ఏప్రిల్ 26 మనం న్యూస్:** భారత స్వతంత్ర ఉద్యమంలో కీలకంగా పోరాటం చేసి దేశానికి స్వతంత్రం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని స్వతంత్ర భారతదేశనికి రాజ్యాంగం రూపకల్పనలో ప్రజాస్వామ్య పరిరక్షణ అతి ముఖ్యమైనదని కట్టుబడి ఉండాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కొనతం చిన్న వెంకటరెడ్డి అన్నారు. నేరేడుచర్ల పట్టణంలో ఒకటి రెండు ఎనిమిది వార్డులలో జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ నాయకుల ఫోటోలు ప్రదర్శిస్తూ రాజ్యాంగాన్ని అందరు గౌరవించాలని రాజ్యాంగానికి లోబడి అందరూ కట్టుబడి ఉండాలని ఆయన అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత అంటూ కాంగ్రెస్ నాయకులు వార్డులలో పాదయాత్ర నిర్వహించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే దాంట్లో ప్రజలను చైతన్యపరిచి బిజెపి టిఆర్ఎస్ పార్టీలో భారత రాజ్యాంగం పట్ల ప్రజాస్వామ్యం పట్ల అవలంబిస్తున్న నిరంకుశ వైఖరిని ఎండగడుతూ కాంగ్రెస్ పార్టీ భారతదేశాల స్వాతంత్రం వచ్చిందని అలాగే తెలంగాణ కూడా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను బిజెపి టిఆర్ఎస్ పార్టీలు వాడిన భాషను ఖండిస్తూ వాడ వాడలా పాదయాత్రలు చేస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్నామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్యక్రమం కోఆర్డినేటర్ కోణతం చిన్నవెంకట రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల సందీప్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రకాష్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మార్కెట్ డైరెక్టర్ మచ్చ శ్రీనుమాజీ కౌన్సిలర్లు నాగయ్య కాంగ్రెస్ నాయకులు పాండు నాయక్ శ్రీనివాస్ రెడ్డి కృష్ణమూర్తి కాసాని సైదులు లింగారెడ్డి రెడ్డి చిన్న సైదులు రంగారెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యకాసులు ఇస్తియాక్ కొప్పుల శ్రీను చింతలచెరువు సైజులు వీరబాబు కార్తీక్ నాగేష్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి



**మొదటి పేజీ తరువాయి**

సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టణంలోని ఐకెపి కేంద్రంలో శనివారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆకస్మిక తనిఖీలు చేశారు.ఈ సందర్భంగా ధాన్యం రాశులను పరిశీలించి,ధాన్యం కొనుగోలు వివరాల రిజిస్టర్ లను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలన్నారు. రిజిస్టర్ లో జరిగిన చిన్న చిన్న తప్పులను సవరించుకోవాలని సిబ్బందిని మందలించారు.కొనుగోలులో అవకతవకలు జరిగితే కఠిన చర్యలు తప్పవన్నారు. కాంటాలలో అవకతవకలు జరగకుండా చూడాలన్నారు.రైతులు తీసుకువచ్చిన ధాన్యం,తీసుకువెళ్లే ధాన్యం వివరాలను రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు.మరో వారం పది రోజులలో కొనుగోలు పూర్తవ్వాలని ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ గోడౌన్లను సందర్శించి,వడ్ల బస్తాలు నెట్టు వేసే విధానాలను పరిశీలించారు. వేసవికాలం దృశ్య ఐకెపి కేంద్రాలలో,గోడంలలో పనిచేసే కార్మికులకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు,మంచినీటి వసతి కల్పించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, తాసిల్దార్ సైదులు, ఎంపీడీవో సోమ సుందర్ రెడ్డి, ఎంపీ ఓ హరి సింగ్, పిఎసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి

- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు



**ఆత్మకూర్(ఎం), ఏప్రిల్ 26 (మనం న్యూస్):** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 28వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగే మహాధర్నాను పాదయాత్రను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా సభ్యులుదాసరి పాండు అన్నారు. శనివారం సిపిఎం పార్టీ ఆత్మకూరు మండల కమిటీ సమావేశం రచ్చ గోవర్ధన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ పార్టీలు మారినా పాలకులు మారిన ప్రజల సమస్యలు పరిష్కారం కావడంలేదని గ్రామాల్లో స్థానికంగా రోడ్లు భవనాలు వ్యక్తిగతమైన సమస్యలు అన్ని రకాల పెన్షన్లు రేషన్ కార్డులు లేక ఏళ్ల తరబడిగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గత టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో రేషన్ కార్డులు పెన్షన్లు ఇస్తామని చెప్పిన ఏ ఒక్కటి ఇవ్వలేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజల సంక్షేమం కోసమే ప్రజా పాలన ఉంటుందని రేషన్ కార్డులు పెన్షన్లు అన్ని సమస్యలు పరిష్కారం చేస్తామని అధికారంలోకి వచ్చి సంవత్సరం పైబడుతున్న నేటికీ ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదని అధికారంలోకి వచ్చే ముందు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని కేవలం ఉచిత బస్సు అమలు చేస్తూ అసంపూర్తిగా కొన్ని సంక్షేమ పథకాలు ఉన్నాయని గత ప్రభుత్వం లాగానే పెట్టుబడుదారి కార్పొరేట్ విధానాలు అమలు చేస్తున్నదని పేదల సంక్షేమాన్ని పేద మద్దతు ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని చిత్తశుద్ధితో పెండింగ్లో ఉన్న స్థానిక సమస్యలు పరిష్కారం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ మండల కార్యదర్శి వేముల భిక్షం, తుమ్మల సత్యనారాయణ రెడ్డి, మల్లెల శ్రీశైలం, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# శశిధర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సహృదయ అనాధ వృద్ధ ఆశ్రమంలో అన్నదానం

**మోటకొండూరు, ఏప్రిల్ 26 (మనం న్యూస్):** మోటకొండూరు మండలం నాంచారి పేట గ్రామ వాస్తవ్యులు కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్ పర్సన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి వారి కుమారుడు శశిధర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రాయగిరి సహృదయ అనాధ వృద్ధ ఆశ్రమంలోని అనాధ వృద్ధుల మధ్య తమ కుమారుడి పుట్టినరోజు జరుపుకొని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు కంది వెంకట్ రాంరెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, శ్వేతా రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .



# నల్లగొండ ఆలేరు బస్సును పునర్ ప్రారంభించాలి



**మోటకొండూరు, ఏప్రిల్ 26 (మనం న్యూస్):** మోటకొండూరు మండలంలోని ముత్తిరెడ్డిగూడెంలో రాయగిరి మోత్కూర్ ప్రధాన రహదారిపై అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఆడెపు శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ నూతన మోటకొండూరు మండలం ఏర్పడి ఆరు సంవత్సర లు కావస్తున్న నేటికీ రవాణా సౌకర్యం లేకపోవడం ప్రజలు చాలా ఇబ్బంది గురవుతున్నారు. మండలానికి ఎనిమిది కిలోమీటర్ల దూరంలో చాడా రెవిన్యూ పరిధిలో ముత్తిరెడ్డిగూడెం కొండాపురం నాంచారి పేట కదిరేనిగూడెం కాటేపల్లి గ్రామ ప్రజలు బస్సు సౌకర్యం లేక వృద్ధులు వికలాంగులు విద్యార్థిని విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు గతంలో ఉన్న నలగొండ వయా మోటకొండూరు నుండి ఆలేరుకు బస్సు నడిచేది అది ఇప్పుడు నడవడం లేదు దీనిపై స్థానిక ఎమ్మెల్యే గారికి ఆర్టీసీ అధికారులకు మరియు డిఎం కి ఆర్ఎం కి ఎన్నోసార్లు విన్నవించడం జరిగింది. నియోజకవర్గ కేంద్రానికి వెళ్లడానికి రాయగిరి నుండి బయలుదేరడం జరుగుతుంది ఇట్టి విషయాన్ని దృష్టిలో ఉంచుకొని తక్షణమే బస్సును పునః ప్రారంభించాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో బిఎస్పి నియోజకవర్గ ఇన్చార్జి గంధ మల్ల లింగస్వామి. బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఈరగాని శ్రీనివాస్ గౌడ్, ముత్తిరెడ్డిగూడెం గ్రామ శాఖ కార్యదర్శి గందమల్ల పాండు, బొడిగ భాస్కర్ గౌడ్, భవన నిర్మాణ కార్మికులు విసం అంజయ్య, బోడ అంజయ్య, బిఆర్ఎస్ యువజన నాయకులు గజ్జెల్లి స్వామి, సకినాల రవి, కాటిక సత్తయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు చిట్టిగల ఉప్పలయ్య, ఆడేపు బిక్షపతి, గంధ మల్ల సందీప్, గంధమల్ల యాదగిరి, కిష్టయ్య, ఆడెపు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## మే డే ను కార్మికులు ఘనంగా నిర్వహించాలి

- సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు పిలుపు

**మోటకొండూర్, ఏప్రిల్ 26 (మనం న్యూస్):** మోటకొండూరు మండల కేంద్రంలో అసంఘటిత రంగ కార్మికుల సిఐటియు జనరల్ బాడీ సమావేశం సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కొల్లూరి ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా మే 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను అసంఘటిత రంగ కార్మికులు జయప్రదం చేయాలి. మే ఒకటవ తేదీన జరిగే ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను కార్మికులు ఘనంగా నిర్వహించాలి సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు పిలుపు. అలాగే సంఘటిత అసంఘటిత రంగ కార్మికుల హక్కులను కాలరాస్తు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి నిరసనగా మే నెల 20వ తేదీన దేశవ్యాప్తంగా కార్మికులంతా రోడ్ల మీదికి వచ్చి దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొంటూ నిరసన తెలియజేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వ విధానాలకు ప్రతిఘటన పోరాటాలు క్రమంగా రూపొందుకుంటున్నాయని కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు కోసం చేసిన పోరాటంలో భారతదేశంలోని కాక అంతర్జాతీయంగా కూడా కార్మిక వర్గానికి విశ్వాసం కలిగించింది అని భవిష్యత్ పోరాటాలకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని కార్మికుల ఐక్యంగా పోరాడమే నిజమైన సంఘటితమని అన్నారు. సుమారు వంద సంవత్సరాల క్రితం ఆనాడు ఉన్న బ్రిటిష్ ప్రభుత్వం మెడలు వంచి కార్మికులు అనేక పోరాటాలు త్యాగాలు చేసి 44 రకాల కార్మిక చట్టాలు సాధిస్తే దాన్ని రద్దు చేస్తూ నాలుగు కోడులుగా విభజించిందని దీనివల్ల కార్మిక వర్గం పూర్తిగా నష్టపోయే విధంగా ఉన్నదని దీన్ని వ్యతిరేకించాలని అన్నారు. మే ఒకటో తేదీన జరిగే 139వ ప్రపంచవ్యాప్తంగా జరిగే ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని కార్మిక వర్గం అంతా మేడే జెండా పండుగగా నిర్వహించి తమ హక్కుల కోసం పోరాటం చేయవలసిన అవసరం ఉందని జిల్లావ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ర్యాలీలు సభలు నిర్వహించుకోవాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోసిఐటియు మండల కన్వీనర్ వడ్డే బోయిన మహేందర్, నాయకులు బందెల పోచయ్య , గోసంగి పరమేశ్వర్, ఈర్ల మైసయ్య, మొగిలి పాక నరసింహ, బోగారం వీరస్వామి, బోట్ల హరికుమార్, తిరుమల్ ఉప్పలయ్య, కొల్లూరి బిక్షపతి, ఐలయ్య, ఉప్పలయ్య, కనకయ్య చారి, ఎండి హోలీ, లక్ష్మయ్య, భాస్కర్, కిష్టమ్మ, లక్ష్మి, సిద్ధమ్మ, అంజమ్మ, సిరియాల అరుణ, ఎల్లమ్మ, యాదమ్మ, మైసయ్య, పద్మ, ఎట్టమ్మ తదితరులు పాల్గొన్నారు

